Digital, tmedia.net.in

టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN


గురువారం 10/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

3 రోజుల వరుస ఘటనలపై విచారణ జరిపిస్తాం

⏭ బీఆర్ఎస్ తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో:

ఉగ్రవాదులకు, స్పీకర్‌ను తిట్టిన వారికి తేడా లేదన్న సీఎం రేవంత్ రెడ్డి కులవివక్ష, అణచివేత చర్యలను తమ ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌లోనే కుట్ర జరిగిందని ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లో భేటీ మొదలుకుని వరుస ఘటనలపై విచారణ జరిపిస్తామని, అంటరానితనం ప్రదర్శించిన వారిపై విచారణకు ఆదేశిస్తున్నామని, కుట్రలు చేసిన వారిని, అమలు చేసిన వారిని కోర్టు ముందు దోషులుగా నిలబెడతామని స్పష్టం చేశారు. అంటరానితనం ఘటనపై విచారణ అధికారిగా విజయ్‌కుమార్‌ను నియమిస్తున్నామని వెల్లడించారు.



అందరినీ శిక్షించేలా విచారణ

అసెంబ్లీ వద్ద అంగప్రదర్శన చేసి మహిళలను ఇబ్బందిపెట్టిన ఘటనపై కూడా విచారణ చేపడుతున్నామని, డ్యూటీలో ఉన్న వారిపై జరిగిన దాడుల వివరాలను కూడా సేకరిస్తామని స్పష్టం చేశారు. ఎక్కడో ఉండి సూచనలు చేసిన వారు, అమలు చేసిన వారిపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కుట్రధారులు, పాత్రధారులు అందరినీ శిక్షించేలా విచారణ చేస్తామని, క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తల్లిని అవమానిస్తారా? : రాష్ట్రంలో నిన్న కేసీఆర్ ఫామ్‌హౌస్ రోడ్డును శుద్ధీకరణ చేశారని, ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేలతో మీటింగ్ పెట్టిన విపక్షనేత కేసీఆర్ చేసిన కుట్ర ఇదేనా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ముందు విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగులను ఇబ్బంది పెట్టారని, దళితుడైన సభాపతిని ఘోరమైన పదంతో దూషించారని ఆరోపించారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండొచ్చని, కానీ తల్లిని అవమానిస్తారా? నిలదీశారు. సభాపతికి (మిగతా 3లో)

బీజేపీకి రూ.1,473 కోట్ల విరాళాలు



⏭ కాంగ్రెస్ కంటే 7 రెట్లు ఎక్కువ

టి మీడియా, సెప్టెంబర్ 9, ఢిల్లీ బ్యూరో:

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ భారీగా విరాళాలు వచ్చాయి. కాంగ్రెస్?తో పోలిస్తే భారీగానే వ్యత్యాసం కనిపించింది. బీజేపీ కేంద్ర కార్యాలయానికి మాత్రమే దాదాపు రూ.1,473 కోట్ల నిధులు వచ్చాయి. కానీ కాంగ్రెస్?కు మాత్రం కేంద్ర, రాష్ట్ర విభాగాలన్నింటినీ కలిపి వచ్చిన ఆదాయం రూ.207 కోట్లు మాత్రమే వచ్చింది. అంటే బీజేపీకి వచ్చిన మొత్తం నిధులు కాంగ్రెస్ కంటే ఏడు రేట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇరు పార్టీలు ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల్లో ఈ వివరాలు వెల్లడించారు.

బీజేపీ ఖాతాలో రూ.1,472.8 కోట్లు

ఈ ఏడాది అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మార్చి 15 నుంచి మే 6 వరకు బీజేపీ కేంద్ర కార్యాలయానికి రూ.1472.8 కోట్లు ఆదాయం వచ్చినట్లు ఈసీకి సమర్పించిన వివరాల్లో వెల్లడైంది. అయితే కేరళ, బంగాల్ ఎన్నికలకు సంబంధించిన బీజేపీ ఖర్చుల నివేదికలు ఇంకా బహిర్గతం కాలేదు. ఆయా రాష్ట్రాల వివరాలు కూడా కలిపితే పార్టీ మొత్తం ఆదాయం ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఎన్నికల ప్రారంభంలో మార్చి 15న బీజేపీ కేంద్ర కార్యాలయ ఖాతాల్లో సుమారు రూ.6,722.6 కోట్లు ఉన్నాయి. మే 6 నాటికి ఆ మొత్తం రూ.7,627.2 కోట్లకు చేరింది. అంటే ఎన్నికల వ్యవధిలోనే కేంద్ర కార్యాలయ నిధుల్లో రూ.904.6 కోట్ల పెరుగుదల నమోదైంది.

కాంగ్రెస్ నిధుల్లో తగ్గుదల

ఇదిలా ఉండగా, కాంగ్రెస్ మాత్రం ఎన్నికల సమయంలో ఆర్థిక పరిస్థితి భిన్నంగా కనిపించింది. ఐదు రాష్ట్రాల పార్టీ విభాగాలు, కేంద్ర కార్యాలయాన్ని కలిపి ఎన్నికల ప్రారంభంలో సుమారు రూ.169.06 కోట్లు ఉన్నాయి. ఇందులో రూ.22.9 కోట్లు నగదు రూపంలో, రూ.146.1 కోట్లు బ్యాంకు ఖాతాల్లో ఉన్నాయి. ఎన్నికలు ముగిసే సమయానికి ఈ మొత్తం సుమారు రూ.103.2 కోట్లకు తగ్గింది. అంటే ఎన్నికల కాలంలో కాంగ్రెస్ నిధుల్లో దాదాపు రూ.65.86 కోట్ల క్షీణత నమోదైంది.

బీజేపీ ఖర్చు ఎక్కడెంత?

ఇప్పటివరకు బహిర్గతమైన బీజేపీ వ్యయ వివరాల ప్రకారం, అసోం, తమిళనాడు, పుదుచ్చేరిల్లో సుమారు రూ.159.7 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో రూ.130.4 కోట్లు సాధారణ పార్టీ ప్రచారానికి, మిగిలిన మొత్తం అభ్యర్థులు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించింది. అసోంలో బీజేపీ అత్యధికంగా రూ.96.27 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో రూ.76.73 కోట్లు పార్టీ సాధారణ ప్రచారానికి, రూ.19.54 కోట్లు అభ్యర్థుల (మిగతా 3లో)

విజయ్ నాయకత్వంలో కొత్త కూటమి

⏭ రెండో కూటమి సమన్వయ సమావేశంలో నిర్ణయం

టి మీడియా, సెప్టెంబర్ 9,చెన్నై :

తమిళనాడులో కొత్త రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) నేతృత్వంలోని కొత్త కూటమి ఆవిర్భవించింది. దానికి “సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్” అని పేరు పెట్టారు. చెన్నైలోని పనైయూర్‌లో ఉన్న పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన రెండో కూటమి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ తెలిపారు. (మిగతా 2లో)

అసెంబ్లీలో ఏలేటి వ్యాఖ్యలపై దుమారం

⏭ విరుచుకుపడ్డ మంత్రులు

టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో :

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో అసెంబ్లీలో దుమారం రేగింది. సభలోలేని సభ్యులను సస్పెండ్ చేయడం బాధాకరమని అన్నారు. సభ ఉల్లంఘన జరిగినప్పుడు బీజేపీశాసనసభపక్ష నేతగా కొన్ని అంశాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అసెంబ్లీలో పేర్కొన్నారు. ఏ నియమ నిబందనల ప్రకారంగా సస్పెండ్ చేశారని ప్రశ్నించారు. కొత్తగా ఏమైనా పుస్తకం తయారు చేసుకున్నారా ప్రశ్నించారు. గ్రామాల్లో ఏడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి రూల్ బుక్ నడుస్తుందా అడిగారు. బీఏసీలో చెప్పినట్లు సభ నడుపుతారా లేదా రాష్ట్రంలో అనేక సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 22ఏ పై ఎప్పుడూ చర్చిస్తారో చెప్పే వరకు సభలో మా ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార పార్టీ సభ్యులు మండిపడ్డారు.



గౌరవాన్ని కాపాడేలా మాట్లాడాలి సభ ఔన్నత్యాన్ని కాపాడటం మనందరి బాధ్యతన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభ స్థానంలో ఉన్న వారి గౌరవాన్ని కాపాడేలా మాట్లాడాలని హితువు పలికారు. (మిగతా 2లో)



పోలీసులు దాడి ఆధారాలు చూపాం

⏭ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో :

లోక్‌భవన్‌లో గవర్నర్ శివ్?ప్రతాప్ శుక్లాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనపై, శాంతిభద్రతలు, ఇతర అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

కేసు నమోదు కాలేదు

శాసనసభ్యులపై నడిరోడ్డుపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపామని, ఎమ్మెల్యే సబితపై పోలీసుల దాడి, సునీత చీర లాగి దుశ్శాసన పర్వానికి తెరలేపడంపై ఆధారాలు సమర్పించామని తెలిపారు. తమపై దాడులు చేసి తమపైనే కేసులు పెట్టారని శివ్?ప్రతాప్ శుక్లాకు వివరించామని పేర్కొన్నారు. దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు కాలేదని వెల్లడించారు.నిరుద్యోగులను ఏవిధంగా మోసం



చేశారో వివరించాం : తెలంగాణ రాష్ట్రంలో వివరంగా తెలిపామని కేటీఆర్ తెలిపారు. వంద నెలకొన్న పరిస్థితుల గురించి కూడా గవర్నర్‌కు రోజుల్లోనే (మిగతా 3లో)

పోలీసులు దాడి ఆధారాలు చూపాం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ సభ్యులకు ఇష్టంలేనట్లుంది

ఏ అంశంపైనైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న మంత్రి శ్రీధర్‌బాబు సభ కార్యక్రమాలను నిరంతరం అడ్డుకోవడం సమంజసమా అని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. సభ సజావుగా సాగడం బీజేపీ సభ్యులకు ఇష్టం లేనట్లుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని రోజులైనా సభ నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దళిత వర్గాలు, బలహీనవర్గాల హక్కులను కాపాడాలని సూచించారు. సామాజిక న్యాయం చేయాలని లేకపోతే ఏమనాలని ప్రశ్నించారు. విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, 22ఏ సమస్యపైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నామని వెల్లడించారు.

వారిని సమర్థించడం మంచి పద్ధతి కాదు బీజేపీ సభ్యుల వైఖరి మార్చుకుంటేనే మరింత ఎదుగుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. దళితులను అవమానించినవారిని సమర్థించడం మంచి పద్ధతి కాదని సూచించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడితే వారిని మెచ్చుకోవచ్చని పేర్కొన్నారు.

ఎందుకు శుద్ధి చేశారో చెప్పండి

సభ సజావుగా జరగడం బీజేపీ సభ్యులకు ఇష్టంలేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సభ్యసమాజం తలదించుకునేలా స్పీకర్‌పై ఇష్టానుసారం మాట్లాడతారా అని నిలదీశారు. నిరసన కార్యక్రమం చేస్తుంటే శుద్ధి చేయడం మంచి పద్ధతా? అని ప్రశ్నించారు.

ఎర్రవల్లిలో దళితులు కార్యక్రమం చేసిన చోట శుద్ధి చేయడాన్ని ఏమనాలని?, ఖర్గే కూర్చున్న వేదికను ఎందుకు శుద్ధి చేశారో సమాధానం చెప్పాలని బీజేపీ సభ్యులను డిమాండ్ చేశారు.అప్పుడే సభకు వస్తాం : శాసనసభ నుంచి బీజేపీ వాకౌట్ చేసింది. ప్రభుత్వం అజెండా అంశాలను ముందే ఇవ్వట్లేదని బీజేపీ ఎమ్మెల్యేలు ఆరోపింటారు. స్పష్టమైన అజెండా ఇచ్చిన తర్వాతే సభ వస్తామని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



⏭ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

టి మీడియా, సెప్టెంబర్ 9,ఖమ్మం:

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక విగ్రహాల నిమజ్జనం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఘనంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో ఏర్పాట్లు, ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉందని, గతేడాది ఖమ్మం నగర పరిధిలోనే 1,000కు పైగా వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగిన నేపథ్యంలో ఈ ఏడాది నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. మున్నేరు బ్రిడ్జి వద్ద ప్రస్తుతం అవసరమైన స్థాయిలో నీరు అందుబాటులో లేనందున నిమజ్జనంకు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని అనువైన ప్రాంతంలో ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, పోలీస్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవరించాలని కలెక్టర్ సూచించారు.

రూట్‌మ్యాప్, ట్రాఫిక్ డైవర్షన్‌పై ప్రచారం

వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించిన రూట్‌మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేసి ప్రజలకు, ఉత్సవ కమిటీలకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. ట్రాఫిక్ డైవర్షన్ అడ్వైజరీని సెప్టెంబర్ 20వ తేదీ సాయంత్రానికల్లా విడుదల చేయాలని సూచించారు.పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిమజ్జన పాయింట్లపై తుది నిర్ణయం తీసుకోవాలని, నిమజ్జనం సందర్భంగా ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన సంఖ్యలో ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రూట్ మార్పులకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇంటర్నెట్, టీవీ కేబుల్స్ తదితర వాటిని అవసరమైన చోట్ల సర్దుబాటు చేసి, విగ్రహాల తరలింపునకు ఎలాంటి ఆటంకం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.నిమజ్జన రూట్‌లో రహదారి మరమ్మతు పనులు ఉంటే వెంటనే చేపట్టి పూర్తిచేయాలని, నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకుచర్యలు:

గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లైన్‌మ్యాన్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వయంగా అనధికారికంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకొని ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ తీగల వల్ల ఎలాంటి విద్యుత్ షాక్ ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, గణేష్ మండపాల్లో షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు.

అన్ని మౌళిక సదుపాయాలు:లి

జిల్లాలోని ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద అవసరమైన బ్యారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె. జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీహరి, సెక్రటరీ డోవలె సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విజయ్ నాయకత్వంలో కొత్త కూటమి




(మొదటి పేజీ తరువాయి)

తమిళనాడు హక్కుల కోసం పోరాడే పార్టీలన్నీ ఈ కూటమిలో ఉన్నాయని ఆయన చెప్పారు. త్వరలో జరిగే ఉపఎన్నికల్లో కూటమి ఉమ్మడిగా పోటీచేస్తుందని మాణికం ఠాగూర్ ప్రకటించారు. లౌకికవాదం, సామాజిక న్యాయం, రాష్ట్ర హక్కుల సాధనే ధ్యేయంగా బరిలోకి దిగనున్న కొత్త కూటమి త్వరలో జరిగే ఉపఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహరచన చేస్తోంది.టీవీకే వ్యవస్థాపకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో కాంగ్రెస్, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐఎంయూఎల్) వంటి కీలక భాగస్వామ్య పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'అన్ని కేసులను సమానంగా చూస్తాం'

⏭ రాహుల్ పరువు నష్టం కేసుపై సుప్రీంకోర్టు

టి మీడియా, సెప్టెంబర్ 9, లఖ్‌నవూ :



కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత సైన్యాన్ని రాహుల్ కించపరిచిన కేసుకు సంబంధించిన విచారణలో జాప్యం జరుగుతోందంటూ ఫిర్యాదుదారుడి తరపు న్యాయవాది చేసిన వాదనలపై స్పందించింది. కోర్టు అన్ని కేసులను సమానంగా చూస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.

దరఖాస్తు దాఖలు చేయండి : సుప్రీంకోర్టు

సీనియర్ లాయర్ గౌరవ్ భాటియా వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం స్పందించింది. కోర్టు అన్ని కేసులను సమానంగా చూస్తుందని పేర్కొంది. రాహుల్ పరువు నష్టం కేసులో త్వరితగతిన విచారణ కోరుతూ ఒక దరఖాస్తును దాఖలు చేయమని సీనియర్ న్యాయవాది భాటియాను సూచించింది.

అసలేంటి కేసు?

2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ సైనికులపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల భారత భూగాన్ని చైనా స్వాధీనం చేసుకుందని ఆరోపించారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం దాని గురించి పట్టించుకోదని విమర్శించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీని గురించి దేశ మీడియా ప్రశ్నించడం లేదన్నారు. రాహుల్ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి.

రాహుల్‌కు చుక్కెదురు!

రాహుల్ వ్యాఖ్యలు సైన్యాన్ని కించపరిచేలా, వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయంటూ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి లఖ్‌నవూ కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. అయితే లఖ్‌నవూ కోర్టు ఇచ్చిన సమన్లను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ చుక్కెదురైంది. దేశ సైన్యాన్ని కించపరిచేలా మాట్లాడే హక్కు లేదని ఎవరికీ లేదని స్పష్టం చేసింది. ఈ క్రమంలో లఖ్‌నవూ కోర్టు ఇచ్చిన సమన్లను సమర్థించింది.ఈ నేపథ్యంలో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 4న గాంధీ దాఖలు చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు స్వీకరించింది. ఈ కేసును వివరంగా విచారిస్తామని తెలిపింది. ఈ కేసును ఏప్రిల్ 22వ తేదీకి లిస్టింగ్ చేసింది. అయితే ఇప్పటికీ రాహుల్ పరువు నష్టం కేసుపై విచారణ జరపకపోవడంతో ఫిర్యాదుదారుడి తరఫు లాయర్ సుప్రీంకోర్టులో కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ కేసును త్వరగా విచారించాలని సుప్రీం ధర్మాసనాన్ని కోరారు.

ఇరాన్ చమురు ట్యాంకర్లపై అమెరికా దాడులు

⏭ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన టెహ్రాన్

టి మీడియా, సెప్టెంబర్ 9, ఢిల్లీ బ్యూరో:


అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇరాన్‌కు చెందిన ఐదు ముడి చమురు రవాణా నౌకలపై అమెరికా బలగాలు దాడులు నిర్వహించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంటకామ్) వెల్లడించింది. మంగళవారం చేపట్టిన ఈ దాడుల్లో నాలుగు నౌకలు పూర్తిగా ధ్వంసమైనట్లు, మరో నౌక దెబ్బతిన్నట్లు తెలిపింది. అమెరికా యుద్ధనౌకపై ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) 48 గంటల్లో రెండుసార్లు బాలిస్టిక్ క్షిపణులతో దాడికి ప్రయత్నించడంతో ప్రతీకార చర్యగా ఈ దాడులు చేపట్టినట్లు సెంట్కామ్ పేర్కొంది.

ఐదు చమురు నౌకలపై దాడులు

సెంటకామ్ ప్రకటన ప్రకారం, ఒమన్ గల్ఫ్‌లో ఇరాన్‌కు చెందిన నాలుగు ముడి చమురు రవాణా నౌకలు దాడుల్లో ధ్వంసమయ్యాయి. వీడెర్యా ఖార్గ్ ద్వీపం సమీపంలో దెబ్బతిన్నట్లు అమెరికా సైనిక కమాండ్ తెలిపింది. దాడికి సంబంధించిన దృశ్యాలను కూడా విడుదల చేసింది. ఈ దాడులకు ముందు ఐదు నౌకల్లోని సిబ్బందిని ఖాళీ చేయాలని అమెరికా బలగాలు ప్రత్యక్ష ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించింది. మానవ ప్రాణనష్టాన్ని నివారించేందుకు ముందస్తు హెచ్చరికలు ఇచ్చినట్లు పేర్కొంది. ఇరాన్ ప్రభుత్వ అనుబంధ నౌకాదళానికి చెందిన ఈ నౌకలు, టెహ్రాన్ భద్రతా వ్యవస్థకు ఆర్థికంగా కీలకమైనవని అమెరికా పేర్కొంది.

రెండుసార్లు క్షిపణి దాడికి ప్రయత్నం

గత 48 గంటల్లో ఇరాన్? ఒక అమెరికా నావికాదళ యుద్ధనౌకను రెండుసార్లు బాలిస్టిక్ క్షిపణులతో లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నించిందని యుఎస్? సెంట్రల్? కమాండ్ తెలిపింది. అయితే ఆ రెండు దాడులను అమెరికా యుద్ధనౌక విజయవంతంగా తప్పించుకున్నట్లు వెల్లడించింది. ఈ ఘటనలో అమెరికా సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని, యుద్ధనౌక కార్యకలాపాలకు కూడా ఎలాంటి నష్టం జరగలేదని వెల్లడించింది. దాడి ప్రయత్నాల తర్వాత కూడా ఆ యుద్ధనౌక ప్రాంతీయ జలాల్లో గస్తీ కొనసాగిస్తోందని పేర్కొంది. సెప్టెంబర్ 5న కూడా ఐఆర్?జీసీ అమెరికా విమాన వాహక నౌక, గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్‌పై దాడికి ప్రయత్నించిందని సెంట్కామ్ తెలిపింది. ఆ దాడి ప్రయత్నం విఫలమైన తర్వాత మూడు ఇరాన్ ముడి చమురు రవాణా నౌకలను అమెరికా బలగాలు ధ్వంసం చేశాయని పేర్కొంది. తాజాగా మరో ఐదు నౌకలపై చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది.



దాడులకు గురైన నౌకలు సాధారణ వాణిజ్య రవాణా వ్యవస్థలో భాగం కాదని అమెరికా సైనిక కమాండ్ ఆరోపించింది. ఇవి ఐఆర్జీసీ, దాని ప్రాంతీయ మిత్ర బలగాలకు నిధులు సమకూర్చే బహుళ బిలియన్ డాలర్ల రహస్య నెట్‌వర్క్‌లో భాగమని పేర్కొంది. ఇరాన్ తన భద్రతా వ్యవస్థను కొనసాగించేందుకు చమురు ఆదాయంపై ఆధారపడుతోందని అమెరికా చెబుతోంది. ఈ నేపథ్యంలో చమురు రవాణా వ్యవస్థను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడి పెంచే ప్రయత్నంగా తాజా దాడులను పరిశీలిస్తున్నారు.

అమెరికాపై ఇరాన్ ఎదురుదాడి

మరోవైపు అమెరికా దాడులకు ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ చమురు ట్యాంకర్లపై అమెరికా దాడులకు ప్రతీకారంగా ఐఆర్?జీసీ సైనిక చర్యలు చేపట్టినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. జోర్డాన్‌లోని అమెరికా ఆధీనంలోని అల్ అజ్రాక్ వైమానిక స్థావరంపై బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసినట్లు ఐఆర్జీసీ ప్రకటించింది. అమెరికా నావికాదళానికి చెందిన రెండు డిస్ట్రాయర్లను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ పేర్కొంది. ఈ దాడుల్లో ద్రవ, ఘన ఇంధన బాలిస్టిక్ క్షిపణులను ఉపయోగించారని ఆఐర్?జిసి ధ్రువీకరించింది. అమెరికా యుద్ధ విమానాలకు సంబంధించిన హ్యాంగర్లు, రక్షణ షెల్టర్లను లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రకటించింది.

కువైట్, బహ్రెయిన్‌లకు ఇరాన్ హెచ్చరిక

అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ మరో కీలక హెచ్చరిక చేసింది. కువైట్, బహ్రెయిన్ ఓడరేవుల సమీపంలోని చమురు ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది. పోర్టుల్లో నౌకలు లంగరు వేసి ఉన్నప్పటికీ వాటిపై దాడులు జరిగే అవకాశం ఉందని తెలిపింది. నౌకల్లో పనిచేస్తున్న సిబ్బంది వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించింది. అమెరికా బలగాలకు కువైట్, బహ్రెయిన్‌లు ఆశ్రయం కల్పిస్తున్నాయని, తమపై జరిగే దాడులకు సహకరిస్తున్నాయని ఇరాన్ ఆరోపించింది. ఈ హెచ్చరికలతో గల్ఫ్ ప్రాంతంలో వాణిజ్య నౌకల భద్రతపై ఆందోళనలు మరింత పెరిగాయి. ముఖ్యంగా చమురు రవాణాకు కీలకమైన సముద్ర మార్గాల్లో ఉద్రిక్తతలు పెరిగితే అంతర్జాతీయ ఇంధన సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందనే చర్చ మొదలైంది.

హర్మూజ్ జలసంధిలో అమెరికా డ్రోన్ సీజ్

ఇదిలా ఉండగా, హర్మూజ్ జలసంధిలో అమెరికాకు చెందిన అండర్‌వాటర్ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇరాన్ తెలిపింది. ఈ పరిణామం కూడా ఇరు దేశాల మధ్య సముద్ర ఉద్రిక్తతలను మరింత పెంచింది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన ప్రాంతంగా ఉన్న హర్మూజ్ జలసంధిలో అమెరికా, ఇరాన్ బలగాల మధ్య ఎదురుపడే పరిస్థితులు ఏర్పడటంతో అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది.అమెరికా ఇరాన్ నౌకా రవాణాపై దాడులు కొనసాగిస్తే, తమ సైనిక చర్యలు కూడా ఆగవని ఐఆర్?జీసీ స్పష్టం చేసింది. ప్రాంతీయ జలాల్లో ఇకపై ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని వాషింగ్టన్‌ను హెచ్చరించింది. ఇరాన్ క్షిపణులు ప్రాంతీయ గగనతలాన్ని దాటడంతో పొరుగు దేశాల్లోని వాయు రక్షణ వ్యవస్థలు అప్రమత్తమైనట్లు నివేదికలు పేర్కొన్నాయి. దీంతో ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న మధ్యప్రాచ్యంలో పరిస్థితులు మరింత ఆందోళనకరంగా మారాయి.

బీఆర్ఎస్ సభ్యులే తాకుకుంటూ వచ్చారు



⏭ వీడియో విడుదల చేసిన మంత్రి సీతక్క

టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో :

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనపై వీడియోను మంత్రి విడుదల చేశారు. మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా సీతక్క మాట్లాడారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కీచకపర్వం

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కోవా లక్ష్మీ, సునీతా లక్ష్మారెడ్డిలను వెనక నుంచి ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, గంగుల కమలాకర్ తోసేశారని ఆరోపించారు. దీంతో గంగుల కమలాకర్ మహిళా ఎమ్మెల్యేలను వెనకనుంచి నెట్టుకుంటూ ముందుకు వచ్చారని తెలిపారు. ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల మధ్యలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాకుకుంటూ వచ్చారని, అలా చొరబడాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. కోవా లక్ష్మీ, సబితా ఇంద్రారెడ్డిపై ఆ పార్టీ ఎమ్మెల్యేలే అనుచితంగా వ్యవహరించారని ఆరోపించారు. నవీన్ రెడ్డి నెట్టుకుంటూ పోయినప్పుడు ఆ మహిళా ఎమ్మెల్యేలు అయ్యో అని అరిచారని వెల్లడించారు. మహిళా ఎమ్మెల్యేలను వెనక నుంచి తోసిన సుధీర్‌రెడ్డి, గంగుల కమలాకర్?లది కీచకపర్వమని ధ్వజమెత్తారు.స్పీకర్?ను కలిసేందుకు టైం ఇవ్వడం లేదు : మరోవైపు హోంమంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని బీఆర్?ఎస్? మహిళ ఎమ్మెల్యేలు సబిత, సునీత, కోవా లక్ష్మి డిమాండ్? చేశారు. తాతా మధు గురించి విచారణ చేసిన సీఎంకు తమ గురించి పట్టింపు లేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ చావు కోరిన ఎమ్మెల్యేపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని నిలదీశారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన ముఖ్యమంత్రే దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. స్పీకర్‌ను కలిసి బాధ చెప్పుకుంటామంటే సమయం ఇవ్వట్లేదని చెప్పారు. ఎమ్మెల్యేలకే గౌరవం లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మంత్రి సీతక్క డ్రామాలు అని ఎలా అంటారని మహిళా ఎమ్మెల్యేలు నిలదీశారు. సమస్యలపై సమాధానం చెప్పలేక ఇవన్నీ చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఇంటిపైకి వెళ్లడానికి ముఖ్యమంత్రే కారణమని బీఆర్?ఎస్ మహిళా సభ్యులు ఆరోపించారు.

3 రోజుల వరుస ఘటనలపై విచారణ జరిపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

క్షమాపణలు చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని అన్ని పార్టీలు సూచించాయని గుర్తు చేశారు.

మరో కుట్రకు ఆదేశించారు

దళిత సభాపతిని అవమానించినందుకు అందరి మనోభావాలు దెబ్బతిన్నాయని, స్పీకర్‌ను దూషించడాన్ని ఖండిస్తూ ఎస్సీ ప్రజలు దప్పులతో నిరసన తెలిపారని సీఎం పేర్కొన్నారు. ఎక్కడ కుట్ర జరిగిందో అక్కడ దప్పు మోగించి వాళ్ల నిరసన తెలిపారని, ఫామ్‌హౌస్‌కు చాలా దూరంలో దప్పు కొట్టారే తప్ప ఎవరినీ తిట్టలేదు, దాడి చేయలేదని స్పష్టం చేశారు. దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని మాత్రమే వారు కోరారని, వారికి కేసీఆర్ క్షమాపణలు చెప్పకుండా మరో కుట్రకు ఆదేశించారని వెల్లడించారు. కేసీఆర్ ఆదేశాల మేరకే శుద్ధి చేశామని బీఆర్ఎస్ నేత సంధ్యారావు పోస్టు చేశారని, పదేళ్లు సీఎంగా ఉండి విజ్ఞత కలిగిన నాయకుడు ఇలా చేస్తారా? ప్రశ్నించారు.

ఈ ప్రభుత్వం ఉపేక్షించదు

శుద్ధి చేయాల్సింది నేలను కాదని, అంటరానితనం ఆలోచనలను శుద్ధి చేయాలని, తరతరాలుగా వాళ్ల మనసుల్లో ఉన్న కుళ్లు, అంతరాలను శుద్ధి చేయాలని హితవు పలికారు. దళితులు నడిచారని నేలను శుద్ధి చేయించిన దొర అహంకారాన్ని శుద్ధి చేయాలనీ, దళితులను అవమానించిన ప్రతి ఒక్కరిని చట్టపరంగా కూడా శిక్షిస్తామని హెచ్చరించారు. మల్లికార్జున ఖర్గే, ప్రసాద్‌కుమార్‌కు జరిగిన అవమానాలు వ్యక్తులకు జరిగినవి కాదని, కులవివక్ష, అణచివేత చర్యలను ప్రజా ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు.

బీజేపీకి రూ.1,473 కోట్ల విరాళాలు

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఖర్చయ్యాయి. సాధారణ ప్రచార వ్యయంలో ప్రకటనలకు దాదాపు రూ.37 కోట్లు, స్టార్ క్యాంపెయినర్ల ప్రయాణానికి రూ.27.3 కోట్లు ఖర్చయ్యాయి. ఇక తమిళనాడులో బీజేపీ రూ.51.56 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో రూ.44.51 కోట్లు సాధారణ ప్రచారానికి, రూ.7.05 కోట్లు అభ్యర్థుల కోసం వెచ్చించింది. మీడియా ప్రకటనలకు సుమారు రూ.23.96 కోట్లు, స్టార్ క్యాంపెయినర్ల ప్రయాణానికి రూ.10.04 కోట్లు ఖర్చు చేసింది. ప్రచార సామగ్రికి మరో రూ.5.85 కోట్ల వరకు వెచ్చించింది. పుదుచ్చేరిలో బీజేపీ మొత్తం రూ.11.90 కోట్ల ఎన్నికల వ్యయాన్ని చూపించింది. ఇందులో రూ.9.19 కోట్లు సాధారణ ప్రచారానికి, రూ.2.71 కోట్లు అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులకు వెళ్లాయి.

కాంగ్రెస్ ఎన్నికల ఖర్చు రూ.248.55 కోట్లు

ఇక కాంగ్రెస్ ఐదు రాష్ట్రాల్లో కలిపి రూ.248.55 కోట్లు ఎన్నికల్లో ఖర్చు చేసింది. ఇందులో రూ.143 కోట్లు సాధారణ పార్టీ ప్రచారానికి, రూ.105.55 కోట్లు అభ్యర్థుల కోసం ఖర్చు చేసింది. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఐదు రాష్ట్రాల్లో సాధారణ ప్రచారానికి రూ.40.52 కోట్లు ఖర్చు చేయగా, రాష్ట్ర, స్థానిక విభాగాలు మరో రూ.102.49 కోట్లు వెచ్చించాయి. ఈ వ్యయంలో కేరళ అగ్రస్థానంలో నిలిచింది. అక్కడ సాధారణ ప్రచారానికి రూ.59.28 కోట్లు ఖర్చు చేసింది. అసోంలో రూ.22.62 కోట్ల వ్యయం నమోదైంది.

పోలీసులు దాడి ఆధారాలు చూపాం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారని, కానీ ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలు అమలు చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. రైతుబంధు కింద గతంలో రూ.73 వేల కోట్లు ఇస్తే.. ఇప్పుడు యూరియా ఇవ్వట్లేదని తెలిపామని, రైతు బీమా ఎగ్గొట్టి రైతులకు ధీమా లేకుండా చేశారని, రాష్ట్రంలో నిరుద్యోగులను ఏవిధంగా మోసం చేశారో వివరించామని పేర్కొన్నారు.

శ్రీవారి భక్తులకు రూ.2 లక్షలు బీమా

⏭ టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలివే



టీ మీడియా,సెప్టెంబర్9,తిరుమల:

భక్తులు, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను ఈవో ముద్దాడ రవిచంద్రతో కలిసి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా ఎల్ఐసీ ద్వారా భక్తులకు బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తోందన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు వివరించారు. సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు.శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించినట్లు బీఆర్? నాయుడు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తిరుమలలో సహజ మరణానికి రూ.2 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. ఈ పథకం కోసం ఎల్ఐసీ సంస్థకు టీటీడీ నిధుల నుంచి రూ.2.12 కోట్లు చెల్లించేందుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు బీమాను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సీపీఎస్?/ఎన్?పీఎస్? పెన్షనర్లు, వారి కుటుంబాలకు ఈహెచ్?ఎఫ్? సౌకర్యం కల్పిస్తూ రూ.2 కోట్ల యాజమాన్య వాటాకు పాలకమండలి అంగీకారం తెలిపిందన్నారతిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తోందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. ఈ నెల 14వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. సెప్టెంబర్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని, సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే రోజు రాత్రి 9 గంటలకు స్వామివారి పెద్దశేష వాహన సేవలో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు.

తిరుమలలో సింగపూర్, జర్మనీ కళాకారులు


రిలయన్స్ సంస్థ టీటీడీకి విరాళంగా అందించిన 25 ఎలక్ట్రిక్ బస్సులను సెప్టెంబర్ 16న ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 2027 సంవత్సరానికి సంబంధించిన టీటీడీ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని టీటీడీ ఛైర్మన్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలతో పాటు సింగపూర్, జర్మనీ దేశాల నుంచి కళాకారులు పాల్గొననున్నారన్నారు.

ఆన్‌లైన్‌లో ఎస్ఐఆర్ ఓటర్ల నోటీసుల జాబితా

⏭ తెలంగాణలో 92.87 లక్షల నోటీసులు

టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో :

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో భాగంగా నోటీసులు జారీ అయిన ఓటర్ల పూర్తి వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం http://ceotelangana.nic.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. తెలంగాణలో మొత్తం 92.87 లక్షల మంది ఓటర్లను ఎన్నికల అధికారులు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో భారీగా అనామలీస్ ఓటర్లు 60.50 లక్షల మంది, అన్–మ్యాపింగ్ ఓటర్లు 32.36 లక్షల మంది ఉండటం ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటివరకు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ముసాయిదా జాబితాను మాత్రమే అందుబాటులో ఉంచారు. అందులో ఎవరెవరికి నోటీసులు వచ్చాయనే వివరాలు మాత్రం అందుబాటులో లేవు. బీఎల్‌వోలు ఇంటికి వచ్చి స్లిప్ అందిస్తేనే ఆ ఓటరుకు నోటీసులు వచ్చినట్లు తెలిసేది.రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో : నోటీసులు అందుకునే వారి వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని తెలంగాణలోని ప్రధాన పార్టీలు పలుమార్లు ఎన్నికల సంఘం అధికారులకు వినతి పత్రాలను అందించాయి. దీంతో నోటీసులు పొందిన ఓటర్ల వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెబ్‌సైట్‌లో పెట్టారు. ఓటర్లు సీఈవో తెలంగాణ సైట్‌లోకి వెళ్లి నో మ్యాపింగ్ అండ్ అనామలీస్ ఆప్షన్‌లోకి వెళితే అక్కడి మీ జిల్లా, నియోజకవర్గాన్ని ఎంటర్? చేయాలి. మీ గ్రామం పోలింగ్ బూత్? వివరాలు ఉంటాయి. నోటీసులు జారీ అయిన ఓటర్ల వివరాలు పోలింగ్ బూత్‌ల వారీగా పూర్తిగా తెలుసుకోవచ్చు.



Chief Electoral Officer - Telangana
Election Commission of India

Home / Notices

List of Persons to Whom Notices Have Been Issued (After Draft Roll Published on 17-08-2026)

District Name : * 25-Jangaon Assembly Constituency : * 100-Palakurthi

NOTE :
1.Notices have been stored in .PDF Format.
2. Pop-Up Window shall be allowed to view PDF Files (Tools.... PopUp Blocker.... TurnOff PopUp Blocker)

Get Polling Stations

Polling Station No	Polling Station Name	Polling Station Location	English
1	Gudur	Z.P.P.S School	View

నోటీసు జాబితాలో పేరు లేకపోతే వారి ఎస్?ఐఆర్? వివరాలు సమగ్రంగా ఉన్నట్లు గమనించాలి. వారు ఎలాంటి గుర్తింపు పత్రాలను బీఎల్?వోలకు అందించాల్సిన అవసరం ఉండదు. తుది జాబితాలో వారి పేర్లు ప్రచురణకు వెళ్తాయి. నోటీసు జాబితాలో పేరు ఉంటే మాత్రం అధికారులు సూచించిన తేదీల్లో సంబంధిత గుర్తింపు కార్డు వివరాలను అందించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

అక్టోబర్ 7 వరకు అవకాశం

సర్? గడువును పొడిగిస్తూ ఎన్నికల సంఘం సెప్టెంబరు 7 వ తేదీన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి? విజ్ఞప్తితో కేంద్రం గడువును పొడిగించింది. దీంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం అక్టోబర్ 7 వరకు అవకాశం ఉంది. నవంబర్ 9వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లకు ఈ సమయం అత్యంత కీలకం కానుంది.భారీగా నోటీసుల జారీ : బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు నోటీసులు అందించాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా, క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం, కొన్ని చోట్ల నోటీసులు నేరుగా అందిస్తూ, మరికొన్ని చోట్ల ఫోన్? చేసి నోటీసులు తీసుకెళ్లాలని చెబుతున్నారు. దీనికి తోడు ప్రజల్లోను సర్? ప్రక్రియపై అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్ని చోట్ల భారీగా నోటీసులు జారీ అయినా కూడా చాలా తక్కువ మంది మాత్రమే హియరింగ్?కు హాజరవుతున్నారు. సర్? ప్రక్రియతో హైదరాబాద్ నగరంలో భారీ సంఖ్యలో ఓట్లు తొలగిపోనున్నాయి. ఇతర రాష్ట్రాల వారు వారి సొంత రాష్ట్రంలోని ఓటుకే ప్రాధాన్యత ఇస్తుండటంతో ఇక్కడ ఓటును తీసేసుకుంటున్నారు. ఇలా దాదాపు 30 నుంచి 40 లక్షల మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

వాణి ఐ.టి.ఐ లో గ్రాడ్యుయేషన్ డే

ముఖ్య అతిథిగా గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్

టి మీడియా, సెప్టెంబర్ 9, ఖమ్మం:



గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్ మరియు ఖమ్మం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రైనీ గా పూర్తి చేసుకున్న తర్వాత కచ్చితంగా నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్ నందు మీ ఐటిఐ సర్టిఫికెట్స్ తోటి రిజిస్ట్రేషన్ చేసుకొని ఎన్.ఎ.పి.ఎస్ నంబర్ పొందాలని తద్వారా వివిధ కంపెనీలలో అప్రెంటిషిప్ చేసే అవకాశాలను మెరుగు పరుచుకోగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ప్రతి ట్రైనీ విద్యార్థిని విద్యార్థి కష్టపడి తమ శ్రమని వృధా చేయకుండా ఇష్టంగా కంపెనీ లలో పని చేసి మంచి ప్రావీణ్యం తెచ్చుకోవాలని తద్వారా కంపెనీలలో మెరుగైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ కంపెనీ లలో హెచ్.ఆర్ వారు మీ యొక్క కష్టపడే దానిని చూసి మీ యొక్క పనికి గుర్తింపుగా శాలరీ తో పాటు ఇన్సెంటివ్స్, శాలరీ పెరుగుదల మరియు కెరీర్ అడ్వాన్స్మెంట్ ఇస్తారు. కంపెనీ లో జాయిన్ అయినా కూడా కళాశాల యందు ప్లేస్ మెంట్ సెల్ నిరంతరంగా ఇన్స్టిట్యూట్ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ ద్వారా మీకు మెరుగైన అవకాశాలు ఇవ్వటానికి 24 గంటలు పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.లో ఖమ్మం డేర్ డిప్లొమా కళాశాల మైనింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ ఫ్యాకల్టీ వెంకట్రామ్ మాట్లాడుతూ కంపెనీ లలో షిఫ్ట్ విధానం, కంపనీ రూల్స్, లీవ్స్, గ్రాట్యుటీ తదితర అంశాలమీద దిశ నిర్దేశం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సక్రు నాయక్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులను వారి నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్ మరియు ఖమ్మం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్ , స్టాఫ్ వెంకటేశ్వరరావు, దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల ప్రిన్సిపల్ దరిపల్లి స్వాతి, డేర్ డిప్లొమా కళాశాల మైనింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ ఫ్యాకల్టీ వెంకట్రామ్, వివిధ ట్రేడ్స్ ల ట్రైనింగ్ ఆఫీసర్స్ రవళిక, అస్మత్, ప్రవీణ్, యుగంధర్, శివ, యాకూబ్ పాషా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గ్రాడ్యుయేషన్ డే ను విజయవంతం చేశారు.

దేవరకద్ర అభివృద్ధికి 73 కోట్ల 50 కోట్ల మంజూరు



టీ మీడియా, సెప్టెంబర్ 9, దేవరకద్ర:
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, వంతెనల నిర్మాణం కోసం మొత్తం రూ.73 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ.నియోజకవర్గ ప్రజల రాకపోకల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆయా పనుల అవసరాలను ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి, నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క ప్రభుత్వం జారీ చేసిన జీవో కాపీని నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కి అందజేశారు.ఈ నిధులతో నియోజకవర్గంలోని రహదారులు, వంతెనలు, మౌలిక వసతులు మరింత మెరుగుపడనున్నాయని ఎమ్మెల్యే జియంఆర్ పేర్కొన్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో ఈ బ్రిడ్జిల నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి కి, మంత్రివర్యులు సీతక్క కి ఎమ్మెల్యే జియంఆర్ ధన్యవాదాలు తెలియజేశారు.

అర్హుల ఓటు తొలగితే సహించేది లేదు



⏭ **'సర్' ప్రక్రియ**

పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

టీ మీడియా,సెప్టెంబర్9,సింగరేణి(కారేపల్లి):
ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామపంచాయతీలో 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభను జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు,వాటి పరిష్కారానికి చేపడుతున్న ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.'సర్' సర్వే సందర్భంగా వచ్చిన అభ్యంతరాలపై ఎన్నికల కమిషన్ సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేసింది.వాటి పరిష్కారం కోసం బూత్‌ల వారీగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు.నోటీసులు అందుకున్న ఓటర్లు అందులో పేర్కొన్న అభ్యంతరాలకు సంబంధించి అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగింపునకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అభ్యంతరాల పరిశీలనలో మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు.నోటీసులు అందుకున్న ఓటర్లు గ్రామసభలకు హాజరై తగిన పత్రాలు సమర్పించేలా బీఎల్వోలు అవగాహన కల్పించాలని సూచించారు.పరిశీలించిన వివరాలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో బి. పద్మావతి,సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ),గ్రామపంచాయతీ కార్యదర్శి బి.నెహ్రూ తదితరులు ఉన్నారు.

మండపాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలి



⏭ **సీఐ ఎన్.సాగర్,**

ఎస్సై బైరు గోపి అవగాహన

టీ మీడియా, సెప్టెంబర్ 9,సింగరేణి(కారేపల్లి):
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా మండపాల నిర్వాహకులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సింగరేణి సీఐ ఎన్.సాగర్,కారేపల్లి ఎస్సై బైరు గోపి సూచించారు.బుధవారం కారేపల్లిలోని సింగరేణి సర్కిల్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులకు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ,ఎస్సై మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తి వాతావరణానికి భంగం కలగకుండా ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.విద్యుత్ షార్ట్‌సర్క్యూట్లు,అగ్ని ప్రమాదాలు సంభవించకుండా విద్యుత్ కనెక్షన్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు.మండపాల ఏర్పాటు ప్రాంతం,నిమజ్జనం తేదీ,ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు,ఫోన్ నంబర్లతో కూడిన పూర్తి వివరాలను పోలీసులకు ముందుగానే అందజేయాలని సూచించారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించడంతో పాటు పోలీసులకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో వివిధ గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పీఆర్సీపై కీలక ముందడుగు

టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో :
తెలంగాణలో పెండింగ్ కరువు భత్యం (వాయిదాలు, రెండవ వేతన సవరణ కమిషన్ ఫిట్‌మెంట్ ఖరారుపై ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళనలకు సిద్ధమవుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఉద్యోగ సంఘాల నుంచి పెరుగుతున్న ఒత్తిడి దృష్ట్యా నివేదికను వేగవంతం చేసేందుకు సీఎస్ సంజయ్ చర్యలు చేపట్టారు. రెండవ పీఆర్సీ ఛైర్మన్ శివశంకర్ కు లేఖ రాసిన సీఎస్, తుది నివేదికను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. తెలంగాణ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన కీలక సమావేశంలో ఈ విషయాలను పంచుకున్నారు. పీఆర్సీ కమిషన్ నివేదిక అందిన వెంటనే ఉద్యోగుల జీతాల పెంపు, ఫిట్‌మెంట్ శాతంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వానికి వీలు కలుగుతుంది.
సచివాలయంలో కీలక చర్చలు
పీఆర్సీ ప్రక్రియతో పాటు ఉద్యోగులను వేధిస్తున్న



ఇతర ఆర్థిక సమస్యలపై కూడా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. పెండింగ్‌లో ఉన్న డీఏలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్ ముగింపు చెల్లింపులపై సమగ్రంగా చర్చించేందుకు ఈ నెల 18న ఉద్యోగ సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. ఈ భేటీలో పెండింగ్ బిల్లుల విడుదల క్యాలెండర్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వ సానుకూల వైఖరితో ఉద్యోగ వర్గాల్లో కొంత ఉపశమనం లభించినప్పటికీ, 2వ పీఆర్సీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఎలాంటి ఫిట్‌మెంట్ ప్రకటిస్తుందోనని ఉద్యోగులంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

తెలంగాణ భాషకు కాళోజీ చిరునామా



⏭ **కస్తూర్బాలో ఘనంగా జయంతి**

టీ మీడియా,సెప్టెంబర్09,సింగరేణి(కారేపల్లి):
కారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జి.ఝాన్సీ సౌజన్య పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ భాష,యాసకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కాళోజీ నారాయణరావు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.సామాన్య ప్రజలకు అర్థమయ్యే తెలంగాణ యాసలో ఎన్నో రచనలు చేసి,తన కవిత్వంతో ప్రజలను చైతన్యపరిచిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు.ప్రజల సమస్యలు,సామాజిక పరిస్థితులను తన రచనల్లో ప్రతిబింబించి ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించారన్నారు.తెలంగాణ భాషాభివృద్ధికి కాళోజీ చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.విద్యార్థులు కాళోజీ జీవితాన్ని,రచనలను ఆదర్శంగా తీసుకుని మాతృభాషపై మమకారం పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలోనే చీకటి రోజు



⏭ **ప్రజలు చంద్రబాబు వెంటే :**

జమాల్ ఖాన్.

టీ.మీడియా,సెప్టెంబర్9,చింతూరు:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ రాష్ట్ర చరిత్రలోనే ఒక చీకటి రోజు ని చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ తీవ్రంగా మండిపడ్డారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత నిర్బంధించినా చివరికి నిజమే గెలిచిందని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పట్ల రాష్ట్ర ప్రజలు చూపించిన విశ్వాసం, అభిమానం మరింత బలపడిందని తెలిపారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే నాయకుడిగా చంద్రబాబు నాయుడు కి ప్రజలు అండగా నిలిచారని, చివరికి ప్రజల తీర్పుతో తిరుగులేని విజయాన్ని అందించారని జమాల్ ఖాన్ పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యాశాఖ అధికారి

టి మీడియా, సెప్టెంబర్ 9, సంగారెడ్డి :
జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో లంచం తీసుకుంటూ విద్యాశాఖ అధికారి గోవింద రాం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ కాలేజీని ఇన్స్పెక్షన్ చేసి, అనుకూలంగా (పాజిటివ్) రిపోర్ట్ ఇవ్వడానికి అధికారి గోవింద రాం రూ. 50,000/- డిమాండ్ చేశారు.గత వారం లోనే రూ.30, 000/- ఇవ్వగ...మిగతా రూ. 20, 000/- కోసం ఫోన్ చేసి అడగడం తో ఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితుడు.కార్యాలయంలో 20, 000 రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి, టీం. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన అధికారులు... బాధితుడి ఫిర్యాదు మేరకు వ్యూహాత్మకంగా వ్యవహరించిన ఏసీబీ అధికారులు, కార్యాలయంలో రూ. 20,000/- ఇస్తుండగా గోవింద రాంను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి నాయకత్వంలోని టీం ఈ దాడులు నిర్వహించింది. అధికారులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు ప్రారంభించారు.



ఘనంగా బోనాల పండుగ

టీ మీడియా ,సెప్టెంబర్ 9, కూసుమంచి:
మండల కేంద్రం కూసుమంచి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్సీ (మాదిగలు) వర్గానికి చెందిన ప్రజలు, ప్రధానంగా మహిళలు వేకువ జాము నుంచే ఉపవాసాలు పాటించడంతో నిండు పండగ వాతావరణం నెలకొంది. పిల్లలు, మహిళలు స్నానాలు ఆచరించి, నూతన దుస్తులు ధరించి, అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. డప్పు, బ్యాండ్ మేళ్ల తాళాల దరువుల మధ్య, డీజే పాటలకు కేరింతలు కొడుతూ యువత నృత్యాలు చేస్తూ దారి పొడవునా ఉత్సాహభరితంగా సందడి చేశారు. సాంప్రదాయ పద్ధతిలో మహిళలు నెత్తిపై బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ తల్లి ఆలయముకు చేరుకున్నారు. ఆలయములో పసుపు కుంకుమలతో ముత్యాలమ్మ తల్లిని పూజించి, నారికేలాలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాలమ్మ తల్లి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించారు. తాము పిల్లాపాపలతో ఆయురారోగ్యాలు కలిగి, అష్టైశర్యాలతో విరజిల్లుతూ, సుఖ సంతోషాలతో నిండి, పాడిపంటలు కలగాలని తమ కోర్కెలు మొక్కుకున్నారు.



అనంతరం ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి కోళ్లు, గొర్రెలు, మేకలు బలిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎస్సీ (మాదిగ) కుల పెద్దలు, కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావ్, వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, కుల పెద్దలు నలగాటి బాలయ్య, గోపి రవి (లచ్చయ్య), కనకం అక్కులయ్య, కొండ మహిపాల్, గోవిందు లచ్చయ్య, కనకం మైసయ్య, కనకం రామారావు, గోవిందు వెంకన్న, ఎల్లయ్య, విజయ్ పాల్, గడ్డయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రన్నింగ్ పోటీలకు పెబ్బేరు విద్యార్థి



టీ మీడియా, సెప్టెంబర్ 09 పెబ్బేరు:
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన జి చంద్ర హాస్ తండ్రి బాలరాజు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 800 మీటర్స్ రన్నింగ్ విభాగం నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపికయ్యారు చంద్ర హాస్ జె పి నగర్ గురుకుల నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు అతడికి పీ డి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేశారు చంద్ర హాస్ తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టారని చాలా సంతోషంగా ఉందని అన్నారు కాలనీ వాసులు చంద్ర హాస్ ను అభినందించారు.

100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



టీ మీడియా ,సెప్టెంబర్ 9, కూసుమంచి:
గత 5 సంవత్సరాలు రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ విద్యుత్ సరఫరా కి, అడ్డంకులు తొలిగాయి. రైతుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది 100 కెవి సామర్థ్యం గల కొత్త ట్రాన్స్ఫార్మ్ ఏర్పాటు చేయడంతో, హమ్మయ్య ఇక మా కష్టాలు తొలగినట్లే అంటూ, ఆ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేశారు.మండల కేంద్రం కూసుమంచి లోనీ రైతు నెల్లూరి చిన్న బసవయ్య వ్యవసాయ క్షేత్రంలో గత ఐదేళ్లుగా రైతుల వ్యవసాయ విద్యుత్ కొరకు తక్కువ సామర్థ్యం గల ట్రాన్స్ఫారం ఏర్పాటు జరిగింది. ఆ ట్రాన్స్ఫారం కింద 25 మోటర్ల విద్యుత్ వినియోగం పెరగడంతో, అధికలోడు వల్ల నిత్యం ఫీజులు కొట్టేయడం, ట్రిప్పింగు, ట్రాన్స్ఫార్మ్ కాలిపోవడం తదితర సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ పి. వెంకట్, ఏఈ అబ్దుల్ ఖాదీర్ , జె ఎల్ ఎం బాలాజీ, సిబ్బంది, రంగంలోకి దిగి, ఆ ప్రాంత రైతు ఆడెపు శ్రీను వ్యవసాయ క్షేత్రంలో 100 కేవి సామర్థ్యం గల విద్యుత్ కొత్త ట్రాన్స్ఫర్లు ఏర్పాటు చేశారు. దాంతో కొత్త వ్యవసాయ విద్యుత్ కలెక్షన్స్ ఏర్పాటు జరిగింది. నూతన ట్రాన్స్ఫర్ ఏర్పాటుకు, స్థలం ఉచితంగా ఇచ్చిన రైతు ఆడెపు శ్రీను కు, రైతులు ప్రత్యేక అభినందనలు తెలిపి, కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు భాషా దినోత్సవం, కాళోజీ జయంతి



{¡MT& jáÖ ,™d™|¼+‹sY 9 ,€Ôáˆ Å£LsÁT:
ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని ఎం.వి. రామన్ హైస్కూల్ (సి బి ఎస్ సి), ఆత్మకూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఆన్సీ శ్రీధర్ అధ్యక్షత వహించగా, పాఠశాల చైర్మన్ డా. ఎం. శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ డా. ఎం. శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవనాన్ని, వారి భాషను, యాసను, సంస్కృతిని తన రచనల ద్వారా ప్రతిబింబించిన ప్రజాకవి అని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కాళోజీ చేసిన పోరాటాన్ని, ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకురావడంలో ఆయన పోషించిన పాత్రను వివరించారు. మాతృభాషను ప్రేమించడం, గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు తెలుగు భాషా సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.తెలుగు ఉపాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు భాష విశిష్టతను, తెలంగాణ తెలుగు యాసలోని ప్రత్యేకతను వివరించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు భాషను ప్రేమిద్దాం -- తెలంగాణ యాసను గౌరవిద్దాం -- కాళోజీ ఆశయాలను కొనసాగిద్దాం అనే సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.

కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి



టీ మీడియా, సెప్టెంబర్ 9, ఆత్మకూరు:
వనపర్తి జిల్లా ఆత్మకూర్ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ నాయకులు పోలీస్ స్టేషన్ నందు ఆత్మకూర్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై షాద్నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చావు కోరుతూ చేసిన వ్యాఖ్యలను చట్టపరమైన చర్య కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకు మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శీను, మాజీ సిఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్ , కొత్త బాయి శేఖర్, కర్రె శీను, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పైవేట్ ఆస్పత్రి నిర్లక్ష్యం



⏭ ఐదు నెలల పసికందు బలి!లి

టీ మీడియా, సెప్టెంబర్ 9 ,ఆళ్లపల్లి :
కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యం, అధిక ఫీజుల వసూలు ఓ పసికందు ప్రాణాలను బలితీసుకుంది. ఐదు నెలల పసిపాప జ్వరంతో ఆస్పత్రిలో చేరితే, చికిత్స పేరిట వేలాది రూపాయలు గుంజి, చివరికి మృతదేహాన్ని తల్లిదండ్రుల చేతిలో పెట్టిన ఘటన కొత్తగూడెంలో తీవ్ర కలకలం రేపింది. బాబు మృతికి ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బాధితులు, బంధువులు ఆస్పత్రి ఎదుట నిర్వహించిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది.ఆళ్లపల్లి మండల పరిధిలోని అనంతోగు గ్రామానికి చెందిన పోయి పూనెం కిరణ్, యశోద దంపతుల ఐదు నెలల బాబుకు మంగళవారం సాయంత్రం తీవ్ర జ్వరం రావడంతో పాటు ఫిట్స్ వచ్చాయి. దీంతో కంగారుపడిన తల్లిదండ్రులు వెంటనే కొత్తగూడెంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారుమంగళవారం సాయంత్రం నుంచి బుధవారం ఉదయం వరకు బాబుకు చికిత్స అందించిన ఆస్పత్రి సిబ్బంది, చికిత్స పేరిట తల్లిదండ్రుల వద్ద నుంచి రూ. 70,000 వసూలు చేశారు.బుధవారం ఉదయం బాబు పరిస్థితి విషమించడంతో, “పాపాయి చికిత్సకు సహకరించడం లేదు.. మెరుగైన వైద్యం కోసం వరంగల్ లేదా హైదరాబాద్‌కు తీసుకెళ్లండి” అని వైద్యులు హుకుం జారీ చేశారు.వైద్యుల సూచనతో బాబును తల్లిదండ్రులు తమ చేతుల్లోకి తీసుకోగానే శరీరం ఒక్కసారిగా చల్లబడిపోవడమే కాకుండా నల్లగా మారడాన్ని గమనించారు. అనుమానం వచ్చి వెంటనే బంధువులకు సమాచారం అందించారు. ఆస్పత్రికి చేరుకున్న బంధువులు బాబును పరిశీలించి, అప్పటికే పసికందు మృతి చెందినట్లు గుర్తించారు.

ఆస్పత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత

బాబు అప్పటికే మృతి చెందినప్పటికీ ఆ విషయాన్ని దాచిపెట్టి, వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలంటూ కప్పిపుచ్చేందుకు యత్నించిన ఆస్పత్రి యాజమాన్యం తీరుపై బంధువులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి ముందు మృతదేహంతో నిరసన ధర్నా చేపట్టారు. డాక్టర్ల నిర్లక్ష్యం, అడ్డగోలు దోపిడీ వల్లే తమ పాపాయి దక్కలేదని, బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేసే వరకు కదిలేది లేదని భీష్మించారు.

?కళ్లముందే ఐదు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడంతో “మా బాబును మాకు తెచ్చివ్వండి” అంటూ తల్లిదండ్రులు ఆస్పత్రి ముందే కన్నీరు మున్నీరుగా విలపించిన తీరు అక్కడున్న వారిని తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

టీ మీడియా,సెప్టెంబర్ 9 ,పెబ్బేరు:
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని చెంచు వాడ లో పట్ట పగలు వీధి లైట్లు వెలుగుతూ ఉన్నాయి గత నెల జనరల్ బాడీ మీటింగులో స్తానిక ఎం ఎల్ ఏ మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా 200 వాట్ల వరకు ఉచితం గా విద్యుత్ ను అందిస్తుందని కనుక 1 వాట్స్ కరెంట్ కూడా వృథా కాకూడధని భవిష్యత్ తరాలకు అందించాలని జనరల్ బాడీ మీటింగ్ లో తెలియజేసారు అలాంటిది ఎం ఎల్ ఏ మాటలు పెడ చెవిన పెట్టి సమయ పాలన పాటించని మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా వేళ పాల లేకుండా విద్యుత్ వృధా ఆపాలని కాలనీ వాసులు అన్నారు ఆ వీధిలో పిచ్చి మొక్కలు చెదారం వుండటంతో పాములు గట్రా తిరుగుతున్నాయని కొన్ని చోట్ల వీధి దీపాలు లేక రాత్రి పూట చీకట్లో బయటకు రావాలంటే బయంగా వుందని వీధి ప్రజలు వీధి దీపాలు సమకూర్చాలని మున్సిపల్ పాలవర్గాన్ని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

